వివిధ కోర్సుల పరీక్షా ఫలితాల విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, జూన్ 21: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బ్యాచ్‌లర్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ, ఎంబీఏ (టెక్నాలజీ మేనేజ్‌మెంట్) మొదటి సెమిస్టర్, మూడేళ్ల ఫార్మ్‌డీ, ఆరేళ్ల ఫార్మ్‌డీ కోర్సుల పరీక్షా ఫలితాలను విడుదల చేశామని చెప్పారు. ఈ ఫలితాల కోసం ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

బీఏ ఓరియంటల్ లాంగ్వేజెస్ పరీక్షా ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీఏ ఓరియంటల్ లాంగ్వేజెస్ కోర్సు పరీక్షా ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు రెండు, నాలుగు, ఆరో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షా ఫీజును వచ్చే నెల 2లోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. రూ.500 అపరాధ రుసుంతో 8 వరకు చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలను వచ్చే నెలలోనే నిర్వహించనున్నట్లు తెలిపారు.

వివిధ కోర్సుల పరీక్షా తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బీఈడీ (ఓడీఎల్) మూడు, నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్‌లాగ్ పరీక్షలను ఈ నెల 25 నుంచి, మాస్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ (ఎంపీఈడీ) రెండో సెమిస్టర్ రెగ్యులర్, మొదటి సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షలను వచ్చే నెల 3నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. దూరవిద్యా కేంద్రం ద్వారా అందించే పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ డేటా సైన్స్ రెండో సెమిస్టర్ మెయిన్, మొదటి సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షలను ఈ నెల 25 నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్షా తేదీ ల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

6 నుంచి సీపీజీఈటీ పరీక్షలు

రాష్ట్రవ్యాప్తంగా అన్ని యూనివర్సిటీల పరిధిలో అన్ని పీజీ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే సీపీజీఈటీ - 2024 పరీక్షల తేదీలను ఖరారు చేసినట్లు సీపీజీఈటీ కన్వీనర్ ప్రొఫెసర్ ఐ. పాండురంగారెడ్డి తెలిపారు. సీపీజీఈటీని ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా 45 సబ్జెక్టులలో పరీక్షలను వచ్చే నెల 6 నుంచి 15 వరకు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. రోజూ మూడు సెషన్లలో ఈ పరీక్షలు జరుగుతాయని చెప్పారు. పరీక్షలకు సంబంధించిన హాల్‌టికెట్లను వచ్చే నెల 3 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. ప్రవేశ పరీక్షలను ఆన్‌లైన్ విధానంలో నిర్వహిస్తామని వివరించారు. ఇతర వివరాలకు www.osmania.ac.in, www.cpget.tsche.ac.in, www.oua dmissions.com లో చూసుకోవచ్చని సూచించారు.

యువకుడి ఆత్మహత్య

కందుకూరు, జూన్ 21: కందుకూరు పీఎస్ పరిధిలో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై శ్రావణ్ కుమార్ కథనం ప్రకారం.. ఒడిశాకు చెందిన పాండు (27) నాలుగేండ్ల కిందట బతుకుదెరువు కోసం మండలం పరిధిలోని అగన్‌మియాగూడ గ్రామానికి వచ్చి శ్రీనివాస్ వ్యవసాయ పొలంలో కూలీ పనులు చేస్తూ జీవిస్తున్నాడు. అయితే, అదే గ్రామానికి చెందిన తుమ్మల శ్రీనివాస్ వ్యవసాయ క్షేత్రంలో పాండు ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులిచ్చిన సమాచారం మేరకు కందుకూరు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించారు.

ప్రజల గుండెల్లో పదిలంగా జయశంకర్

సార్‌ను ఆదర్శంగా తీసుకోవాలి: ఎల్బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

చంపాపేటలో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

చంపాపేట, జూన్ 21: తెలంగాణ ప్రజల గుండెల్లో ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఎప్పటికీ పదిలంగా ఉంటారని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఉద్యమకారులు బైగళ్ల రాము, రాము, లక్ష్మణ్ ఆధ్వర్యంలో చంపాపేట ప్రైమరీ స్కూల్ ఆవరణలోని జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు మలిదశ ఉద్యమంలో జయశంకర్ చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ముడుపు రాజ్‌కుమార్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వర్, యూత్‌వింగ్ అధ్యక్షుడు శ్రీనాథ్, డివిజన్ మాజీ అధ్యక్షుడు వింజమూరి రాఘవాచారి, నాయకులు కట్ట వెంకటేశ్, నర్సింహ, సతీశ్‌గౌడ్, యాదగిరి రవిముదిరాజ్, ఆనగొంది జంగయ్య, కుందెల్ల మహేశ్, కొత్తపేట ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

- మన్సూరాబాద్, జూన్ 21: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవతాన్నే త్యాగం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆలోచనలకు అనుగుణంగా యువత పయనించాలని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా తెలిపారు. ఎల్బీనగర్‌లో కార్మిక సంక్షేమ సంఘం అధ్యక్షుడి ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నరేందర్‌గౌడ్, మదన్‌మోహన్, సల్వాచారి, విష్ణుచారి, రాజు, గోపాల్, పర్వతం శ్రీనివాసచారి, నిరంజన్, యాదగిరి, నారాయణ, నరేశ్ గుప్తా, శ్రీధర్, చింతల రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.
- ఆర్కేపురం, జూన్ 21: ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ ఆవశ్యకతను ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవిందశర్మ, డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నాగేశ్ తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి కార్యక్రమాన్ని డివిజన్ అధ్యక్షులు పెండ్యాల నాగేశ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో న్యాలకొండ శ్రీనివాస్‌రెడ్డి, గొడుగు శ్రీనివాస్, కొండ్ర శ్రీనివాస్, సిద్దగోని వెంకటేశ్‌గౌడ్, మహేందర్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి, అనురాధ, లతశ్రీ పాల్గొన్నారు.
- ఎల్బీనగర్: దిల్‌సుఖ్‌నగర్ విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాలులర్పించిన అధ్యక్షుడు రామదాసు రవిచారి, గౌరవాధ్యక్షుడు ఎర్రోజు వేణుగోపాలచారి, ప్రధాన కార్యదర్శి తుదిమిళ్ల లవకుమార్, వెంకటరమణ, శ్రీనివాసచారి, కీర్తిగారి అనంతచారి తదితరులు
- ఎల్బీనగర్: తెలంగాణ వికాస సమితి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నక్కెర్తి శ్రీనివాసచారి ఆధ్వర్యంలో కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, ప్రొద్దుటూరి వేణుగోపాల్, సైదులు, అనంతచారి, లక్ష్మయ్య పాల్గొన్నారు.

ఎల్బీనగర్‌లో ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా, తదితరులు



జయశంకర్ సార్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవిందశర్మ, డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నాగేశ్, తదితరులు

యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం

ఎల్బీనగర్, జూన్ 21: ప్రతి రోజూ యోగా చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెపారు. శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని సరూర్‌నగర్ ఇందిరా ప్రియదర్శిని పార్కులో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానసిక, శారీరక పరిపుష్టత యోగాతోనే సాధ్యమన్నారు. ప్రతి ఒక్కరూ యోగా సాధన ద్వారా శరీరానికి శక్తితో పాటు రోగనిరోధక శక్తిని పెంచుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భవానీ ప్రవీణ్‌కుమార్, డివిజన్ అధ్యక్షుడు జక్కల శ్రీశైలం యాదవ్, వరప్రసాద్‌రెడ్డి, మహేందర్ యాదవ్, భాస్కర్ గంగపుత్ర, రాకేశ్, టింకూ, అశోక్, శ్రీధర్, శ్రీకాంత్, రవీందర్, వెంకట్ రెడ్డి, అశీశ్, యోగా గురువులు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారత కోసం యోగా..

సైదాబాద్: కంచన్‌బాగ్ డీఆర్డీవో ఎస్టేట్ మేనేజ్‌మెంట్ యూనిట్ (ఆర్ఆండ్‌డీ) కార్యాలయ ఆవరణలో శుక్రవారం 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ''మహిళా సాధికారత కోసం యోగా'' పేరుతో నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్డీవో ఎస్టేట్ మేనేజ్‌మెంట్ యూనిట్ (ఆర్ఆండ్‌డీ) చీఫ్ ఇంజినీర్, ఎస్టేట్ మేనేజర్ డాక్టర్ షేక్ గౌస్ మొహిద్దీన్ మాట్లాడుతూ.. నిత్యం యోగా చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం, మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. అదే విధంగా సైదాబాద్‌లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ మెడికల్ హెరిటేజ్ (ఆయూష్) కార్యాలయంలో ఇన్‌చార్జి డైరెక్టర్ డాక్టర్ జీపీ. ప్రసాద్, డాక్టర్ అష్పాక్ అహ్మద్, డాక్టర్ క్రిస్ ఆంటోనీ, లైబ్రేరియన్ శ్రీనివాస్‌రావు, సంస్థ సిబ్బంది యోగాసనాలు వేశారు. అలాగే మలక్‌పేట ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో కేశవ్ మెమోరియల్ ఇంజినీరింగ్ కాలేజ్ ఎన్‌సీసీ విద్యార్థులు, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మలక్‌పేట బాలికల జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ బద్రుసేన్, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రాధాకిషన్, డాక్టర్ స్వప్న, రెడ్యా నాయక్, దివ్య తదితరులు పాల్గొన్నారు.

- మన్సూరాబాద్: మన్సూరాబాద్ మహవీర్ హరిణ వనస్థలి నేషనల్ పార్కులో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అనంతుల విక్రమ్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా డీఎఫ్ఓ కె.సుధాకర్‌రెడ్డి, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పోచబోయిన జగదీశ్‌యాదవ్, డి.నరేందర్‌రెడ్డి, ఎం.నర్సింహులు, ఎం.జగన్మోహన్ రెడ్డి, కృష్ణ, రాంరెడ్డి, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.
- మన్సూరాబాద్ పెద్ద చెరువు ప్రాంగణంలో కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో యోగా గురువు భరత్‌భూషణ్ యోగాసనాలు వేయడంతో కలిగే లాభాలపై అవగాహన కల్పించారు. వివిధ కాలనీల సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.
- బండ్లగూడలోని జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌లో డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ మాథ్యూ జోసెఫ్, యోగా గురువు రవికుమార్ పాల్గొన్నారు.
- ఆటోనగర్‌లోని మహవీర్ హరిణ వనస్థలి నేషనల్ పార్కులో మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి, యోగా గురువులు సోమేశ్వర్‌రావు, వెంకట్‌రెడ్డి, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు విగ్నేశ్వర్‌రెడ్డి, జక్క రవీందర్, జగన్మోహన్ రెడ్డి, సుధీర్‌రెడ్డి, ప్రకాశ్‌రెడ్డి, జగదీశ్‌యాదవ్, నర్సింహారెడ్డి, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
- వనస్థలిపురం: ఎన్జీవోస్ కాలనీలోని రాజీవ్‌గాంధీ పార్కులో బీఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, రాజీవ్‌గాంధీ పార్కు వాకర్స్ అసోసియేషన్ యోగా గురువు వెంకట్‌రావు, అధ్యక్షుడు ఉపేందర్‌రెడ్డి, ఎంకే గౌడ్, అశోక్, రవీందర్‌రెడ్డి, అనంతరెడ్డి, శ్రీశైలం, హనుమంత్‌రెడ్డి, శ్రీనివాస్, ఓంరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రాజేశ్, ప్రభాకర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, దర్శన్‌గౌడ్, రవికుమార్ పాల్గొన్నారు.
- కందుకూరు: కందుకూరు మండల కేంద్రంలోని టంకరి రాంరెడ్డి ఫంక్షన్‌హాల్‌తో పాటు జైత్వారం ప్రభుత్వ పాఠశాలలో యోగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జైత్వారం మాజీ సర్పంచ్ పర్వతాలు, ఉపాధ్యాయులు పుష్ప, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్, శోభ, సుమతి, విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.
- చాదర్‌ఘాట్: ఏక్తా జనశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు రాజేశ్ యాదవ్, ఐలేశ్, జ్ఞానేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.
- మలక్‌పేట: సలీంనగర్ పార్కులో బీజేపీ భాగ్యనగర జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి, నాయకులు బొక్క మధుసూదన్ రెడ్డి, మూసారాంబాగ్ డివిజన్ అధ్యక్షుడు కొప్పుల దినేశ్, సురేందర్, కాలనీవాసులు తదితరులు పాల్గొని యోగాసనాలు వేశారు.

ప్రియదర్శిని పార్కులో యోగాసనాలు వేసిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, తదితరులు

కరెంట్ షాక్‌తో ఇంటర్ విద్యార్థి మృతి

- ప్రహరీ దూకి పారిపోతుండగా చోటుచేసుకున్న ఘటన
- ఉస్మానియా మార్చురీకి మృతదేహం తరలింపు

హయత్‌నగర్, జూన్ 21: విద్యుత్ షాక్‌కు గురై ఓ విద్యార్థి మృతి చెందిన సంఘటన హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం వెలుగు చూసింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, తెనాలికి చెందిన కర్రి చాముండేశ్వరి, విజయ్ కుమార్ దంపతులకు కుమార్తె, కుమారుడు గిరీశ్ కుమార్ (15) ఉన్నారు. వీరందరూ హైదరాబాదులోని మారేడ్‌పల్లిలో నివాసముంటున్నారు. ఈనెల 12న గిరీశ్ కుమార్ ఇంటర్ విద్య కోసం అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, కోహెడ గ్రామంలోని నారాయణ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్ పొందాడు. కళాశాలలో ఉండేందుకు ఇష్టపడని గిరీశ్ కుమార్ ఈ నెల 20న అర్ధరాత్రి కళాశాల ప్రాంగణం ప్రహరీ దూకి పారిపోయేందుకు ప్రయత్నించాడు. ప్రహరీ పైనే ఉన్న విద్యుత్ తీగలు తగిలి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌పై పడిపోయాడు. దీంతో విద్యుత్ ప్రమాదానికి గురైన గిరీశ్ కుమార్ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న కళాశాల యాజమాన్యం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చరీకి తరలించారు. విద్యార్థి మృతి చెందిన విషయం తెలుసుకొని పోలీసు అధికారులు కళాశాల ప్రాంగణం వద్ద ముదస్తు చర్యల్లో భాగంగా భారీ బందోబస్తు నిర్వహించారు.

గిరీశ్ కుమార్ (ఫైల్)

అక్రమ నిర్మాణాల కూల్చి వేతలు.. ఉద్రిక్తం

నందిహిల్స్ అక్రమ నిర్మాణాలను అడ్డుకున్న వైనం

బడంగ్‌పేట, జూన్ 21: మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నందిహిల్స్‌లో జరుగుతున్న అక్రమ నిర్మాణాల కూల్చివేతలు గందర గోళంగా మారింది. ఒకరిపై ఒకరు దాడి చేసుకునే వరకు వచ్చింది. అక్రమ నిర్మాణదారులు, మున్సిపల్ అధికారుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. మాస్టర్ ప్లాన్ రోడ్డులో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని తిరుపతి రెడ్డి (బీజేపీ నేత) కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఉత్తర్వుల మేరకు మీర్‌పేట మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ ఆదేశాలతో టౌన్ ప్లానింగ్ అధికారి మహేశ్ చంద్రకాంత్ తన సిబ్బందితో అక్రమ నిర్మాణాలు కూల్చివేయడానికి శుక్రవారం వెళ్లారు. అక్రమ నిర్మాణాలు కూల్చివేస్తున్నారన్న విషయం తెలుసుకున్న బీజేపీ నేత బుచ్చి రాములు వందలాది మందితో అక్కడికి వచ్చి అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కూల్చివేతలను అడ్డుకున్నారు. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అయితే, అక్రమ నిర్మాణాలను తొలగించాలని కోర్టును ఆశ్రయించిన వ్యక్తి కూడా బీజేపీ నేతనే కావడంతో అందరు అవాక్కయ్యారు. తీవ్ర ఉద్రిక్తతల మధ్య తూ.తూ. మంత్రంగా అధికారులు కూల్చివేతలు చేపట్టి.. చేతులు దులుపుకొని వెళ్లారు.

హైదరాబాద్ కీ షాన్ ఉస్మానియా దవాఖాన

- ఎంఆర్ఐ, ఆధునీకరించిన మెడికల్ ఓపీ, మోడ్రన్ కిచెన్ ప్రారంభం
- త్వరలోనే జీఎన్ఎం హాస్టల్ భవనాన్ని నిర్మిస్తాం
- ఉస్మానియా భవనం కట్టడంపై సీఎంతో చర్చించి నిర్ణయం తీసుకుంటాం : రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

సుల్తాన్‌బజార్, జూన్ 21: ఉస్మానియా దవాఖాన హైదరాబాద్ షాన్ అని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. శుక్రవారం ఉస్మానియా దవాఖానలోని కులీ కుతుబ్ షా భవనంలో రూ.13.97కోట్ల నిధులతో ఏర్పాటు చేసిన ఎంఆర్ఐ, ఓపీ బ్లాక్‌లోని మొదటి అంతస్తులో రూ.55 లక్షలతో ఆధునీకరించిన మెడికల్ ఓపీ, ఏఆర్‌టీ సెంటర్లను, రూ.2.16 కోట్లతో ఆధునీకరించిన మోడ్రన్ కిచెన్‌లను రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్‌యాదవ్, ఎమ్మెల్సీలు ఎం.ఎస్. ప్రభాకర్‌రావు, సురభి వాణీదేవి, మీర్జా రహమత్ బేగ్, గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్, కార్పొరేటర్ శంకర్ యాదవ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 1951లో నిర్మించిన జీఎన్ఎం నర్సింగ్ కాలేజీ హాస్టల్ శిథిలావస్థకు చేరడంతో నూతన హాస్టల్ భవనాన్ని నిర్మిస్తామని తెలిపారు. త్వరలో హెల్త్ పాలసీపై కీలకమైన నిర్ణయం తీసుకోబోతున్నట్లు వివరించారు. ప్రైమరీ, సెకండరీ హెల్త్ వైద్య విభాగాలను బలోపేతం చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. ఉస్మానియా దవాఖానకు నూతన భవనం విషయమై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చిస్తానని చెప్పారు. ఈ సందర్భంగా డైట్ వివరాలను డైటీషియన్ జగదీశ్వర్, దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ నాగేందర్ మంత్రికి వివరించారు. అనంతరం వైద్యుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వ వైద్యుల సంఘం ప్రతినిధులు వైద్యులు బి.రమేశ్, పల్లం ప్రవీణ్, సిద్దిపేట రమేశ్, కృష్ణారెడ్డి, రంగా అజ్మీరా మంత్రికి వినతి పత్రాన్ని అందజేశారు. హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ప్రభుత్వ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చోంగ్తు, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్, ఉస్మానియా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నరేంద్రకుమార్, టీజీఎంఎస్ఐడీసీ చీఫ్ ఇంజినీర్ దేవేందర్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ చలపతిరావు, సూపరింటెండెంట్ ఇంజినీర్ డి.సురేందర్‌రెడ్డి, ఆర్డీవో మహిపాల్, ఎమ్మార్వో ప్రేమ్‌కుమార్, దవాఖాన అడిషనల్ సూపరింటెండెంట్ డాక్టర్ త్రివేణి పాల్గొన్నారు.

మోడ్రన్ కిచెన్‌ను ప్రారంభించి, డైట్‌ను ఆసక్తిగా తిలకిస్తున్న మంత్రి దామోదర రాజనర్సింహ

కందుకూరులో కల్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

కేసీఆర్ పాలనలో పేదలకు న్యాయం

- గత పథకాలను ప్రభుత్వం కొనసాగించాలి
- రాజకీయాలకు తావులేకుండా పాలన కొనసాగించాలి
- మెడికల్ కళాశాల, ఆస్పత్రి భవనాల నిర్మాణాలు చేపట్టాలి
- చెక్కులతో పాటు తులం బంగారం ఇవ్వాలి: మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

కందుకూరు, జూన్ 21 : కేసీఆర్ పాలనలో పేద ప్రజలకు న్యాయం జరిగిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి రాజకీయాలకు తావులేకుండా పాలన కొనసాగించాలని కోరారు. అభివృద్ధిలో తాము వ్యతిరేఖం కాదని తేల్చిచెప్పారు. శుక్రవారం కందుకూరు మండల కేంద్రంలో 102మంది కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. చెక్కులతో పాటు తులం బంగారం కూడా ఇవ్వాలని కోరారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, అదే విధంగా కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను కొనసాగించాలని కోరారు. కందుకూరు వరకు మెట్రోను తీసుకురావాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు. మెడికల్ కళాశాలతో పాటు ఆస్పత్రి నిర్మాణాలను తక్షణమే ప్రారంభించాలని కోరారు. పార్మాసిటీకి పరిశ్రమలు వచ్చే విధంగా కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఫార్మా రైతులకు ఇచ్చిన ప్లాట్ల పొజీషన్‌ను చూపించాలని తెలిపారు. అభివృద్ధిలో ప్రభుత్వానికి సహకరిస్తామని తెలిపారు. పేద మహిళల కోసం కల్యాణలక్ష్మి, షాదీముబారక్, కేసీఆర్ కిట్లు, ఇంటింటికి మంచి నీరు అందించిన ఘనత కేసీఆర్‌కు దక్కుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, ఎంపీపీ మంద జ్యోతి పాండు, వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, వైస్ చైర్మన్ గోపిరెడ్డి విజేందర్‌రెడ్డి, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సురుసాని రాజశేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జయేందర్ ముదిరాజ్, గంగాపురం లక్ష్మీనర్సింహారెడ్డి, కాకి దశరథ ముదిరాజ్, మహిళా అధ్యక్షురాలు, ఎంపీటీసీ తాండ్ర ఇందిరమ్మ దేవేందర్, మేఘనాథ్‌రెడ్డి, సామ మహేందర్ రెడ్డి, నరేందర్‌గౌడ్, ఆనేగౌని దామోదర్‌గౌడ్, యూత్ నాయకులు తాళ్ల కార్తీక్, బొక్క దీక్షిత్ రెడ్డి, అశోక్ ముదిరాజ్, రామకృష్ణ, తాసీల్దార్ గోపాల్, నాయబ్ తాసీల్దార్ తాజుద్దీన్, ఆర్.ప్రేమ్‌కుమార్, బర్కం వెంకటేశ్, రవీందర్, ప్రశాంత్‌చారి, డైరెక్టర్లు పొట్టి ఆనంద్, సామ ప్రకాశ్‌రెడ్డి, శ్రీహరి, కొండల్‌రెడ్డి, మస్కు బాబు, కంద పెద్ద నర్సింహ, పెద్ద రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ పనులు ఆపాలి

చంపాపేట, జూన్ 21: బస్తీల్లో అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ వేయడం నిబంధనలకు విరుద్ధమని.. వెంటనే పనులు ఆపాలని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఆదేశించారు. మార్నింగ్ వాక్‌లో భాగంగా శుక్రవారం కటికోనికుంట, రాఘవేంద్ర కాలనీ, శిఖరా ఎన్‌క్లేవ్ ముందు నుంచి చిన్నపాటి వీధుల్లో అండర్ గ్రౌండ్ 33/కేవీ విద్యుత్ కేబుల్ వేస్తున్నారని.. దీంతో తమ వాడలకు ప్రమాదం పొంచి ఉందని.. కేబుల్ వేయటాన్ని తాము అడ్డుచెప్పినా కాంట్రాక్టర్ చెవిన పెట్టకుండా కేబుల్ వేయిస్తున్నాడని ఆయా కాలనీవాసులు ఎమ్మెల్యేకు వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత డీఈ వెంకటరమణ, ఏఈ సంతోష్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడి కాలనీవాసులను ఒప్పించకుండా కేబుల్ వేయడం నిబంధనలకు విరుద్ధమని.. వెంటనే పనులు ఆపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బీసుకుంట్